విశాలాంధ్ర కృష్ణా జిల్లా

డ్రైనేజీ నీటిని తొలగించండి : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయులు అందజేయడంలో ఎటువంటి అలసత్వం చేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం పట్టణంలోని బసుస్టాండు, కొత్తి బోమ్మ సెంటర్‌ల వద్ద నూతన డ్రైనేజీ పనులు వల్ల మురుగునీరు రోడ్ల మీదకు రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సదరు విషయాన్ని తెలుసకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో ఫోనులో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫ్లై ఓవర్ బిడ్జి పనుల శరవేగం జరగడం వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయాని వాటి విషయంలో మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని చూచిచారు.

రైల్వేస్టేషన్‌లో సెల్‌పోన్లు రిక్వరీ

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన సెల్ ఫోన్లను తిరిగి పోగొట్టుకున్న వారికి శనివారం అందజేశారు. ఈ సందర్బంగా రైల్వే ఎస్.ఐ బి.వెంకటేశ్వర్లు విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతకాలంగా పోయిన సెల్ఫోన్లను వివరాలను సేకరించి పోలీసు సంకేతిక విధనం ద్వారా పోయిన సెల్ఫోన్లను ట్రేస్ చేసి రికవరీ చేయాడం జరిగిందన్నారు. సుమారు 1లక్ష విలువ చేసే సెల్ పోన్లులను పోగొట్టుకున్న వారికి అందజేయడం జరిగిందన్నారు. రైలేలో ప్రయాణిం చేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సెల్ఫోన్లోని చార్జింగ్ పెట్టి నిద్రపోతున్న సమయంలో తరచుగా ఈ సెల్ఫోన్ దొంగతనాలు జరుగుతాయన్నారు. వాటిని అరికట్టడానికి ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కోసూరులో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-కూచిపూడి : పూర్వ ప్రాథమిక పాఠశాల (అంగన్వాడి కేంద్రాలు) లో శిక్షణ పొందిన విద్యార్థులు ఒకటో తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో నే చేరి ఉన్నతలుగా ఎదగాలనికోసూరు గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్ బాబు పేర్కొన్నారు. మొవ్వ మండలం కోసూరులో పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలన్నీకలిపి ఒక కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ హాజరై ప్రభుత్వ పాఠశాలలో చేరితే కలిగే ప్రయోజనాలను, ఉపయోగాలనుపిల్లల తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి గ్రాడ్యుయేషన్ అయిన పిల్లలకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోమొవ్వ సెక్టార్ సూపర్వైజర్ ఏనుగు పుణ్యవతి, అంగన్వాడి కార్యకర్తలు టి శిరీష, ఎం పరిమళ గౌరమ్మ, జీవి శివ కుమారి, పి పద్మావతి, పి వీరమ్మ, ఎం మల్లేశ్వరి, ఏఎన్ఎం బి లక్ష్మి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్య సమస్యలకు చెక్

విశాలాంధ్ర-కూచిపూడి : యోగా సాధన తో ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చునని ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ ఎం భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మొవ్వ మండలంలోని కాజ ఆయుష్ వైద్యశాలలోనియోగా శిక్షకులు మంద మాధవి హరీష్ రెడ్డి, రాయన నరసింహారావుల సారధ్యంలో ఆయుష్ వైద్యశాలలో,శ్రీ పేకేటి నరసారెడ్డిజిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాధాన్యతను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్.హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమణి, ఉపాధ్యాయులు, పామర్రు నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ కొల్లూరు రమేష్ బాబు తదితరులు యోగా శిక్షకులతో పాల్గొన్న అంతర్జాతీయ యోగా దినోత్సవం లో 120 మందికి పైగా విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే ...

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని నిడుమోలుసెక్టార్లోగలమంత్రి పాలెం అంగన్వాడీ కేంద్రంలో శనివారం"గ్రాడ్యుయేషన్ డే"వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక విద్యకు అర్హులైన ప్రీస్కూల్ పిల్లలకు ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో చేరటానికి వీలుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. నిడుమోలు

సెక్టార్.సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా ఆధ్వర్యంలో సభా కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయ మహిళా పోలీస్ ఎం అనిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బి మౌనిక, ఎం.ఎల్ హెచ్ వి వి శిరీష, ఎంపీయుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రత్న మాణిక్యం, అంగన్వాడీ కార్యకర్తలు వివి శేషు కుమారి, బి సుస్మిత, జే బేబీ, సిహెచ్ సునీత, వి మహాలక్ష్మి, ఆశా కార్యకర్త ఎం శాంతకుమారి లు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాముకు అమరావతి రైతుల అభినందనలు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాము రికార్డు మెజార్టీతో విజయం సాధించడంతో శనివారం అమరావతి రైతులు స్వాగతం పాలికి రాముకు ప్రతేక ధన్యావాదలు తెలిపారు. రెండోరోజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అమరావతి రైతులు ఘన స్వాగతం పలికి ప్రతేకంగా అమరావతిలోని మందడం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అమరావతిని వేతిరికేంచిన దుర్మార్గుడైన మాజీ మంత్రి కొడాలి నాని అసెంబ్లీలో అడుగుపెట్టకుండా, చిత్తుచిత్తుగా ఓడించిన ఎమ్మెల్యే రాముకు పూలమాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు 'స్టాప్ డయేరియా' : కలెక్టర్ బాలాజి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : డయేరియా నియంత్రణ కోసం జిల్లాలో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలలపాటు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించి, పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శనివారం కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, వైద్య, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి డయేరియా నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి కాలుష్యం కారణంగా డయేరియా బారిన పడే అవకాశం ఉందన్నారు. కావున తాగునీరు కలుషితం కాకుండా గ్రామాల్లో పట్టణాల్లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు రెగ్యులర్గా తనిఖీ చేసి, క్లీనింగ్ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు క్లీనింగ్ చేసినట్లు చుట్టుపక్కల వారితో సంతకం తీసుకొని వారి ఫోన్ నెంబర్ నమోదు చేయాలని, ఇందుకోసం రిజిస్టర్ నిర్వహించాలన్నారు. తాను స్వయంగా ర్యాండంగా తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలిస్తామన్నారు. క్లీన్ చేశాక ట్యాంకులపై సరైన మూతతో మూసి ఉంచాలని, లేనియెడల బల్లి, పురుగులు వంటివి ట్యాంక్ లో పడి, మనకు తెలియ కుండానే తాగునీరు కలుషితం అవుతుందన్నారు. తాగు నీటిని సరైన విధంగా క్లోరినేషన్ చేయాలని, ఇది చాలా ప్రాముఖ్యం అన్నారు. నీటి శాంపుల్స్ పరీక్షలు జరపాలన్నారు. వాటిని బయోలాజికల్ ఎనాలసిస్ తప్పనిసరిగా, ఎక్కువసార్లు చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో వార్డు సచివాలయం ఎమినిటీస్ సెక్రటరీలు, గ్రామాల్లో వార్డు సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్లు వారి పరిధిలోని పైపులైనులన్నీ తనిఖీ చేసి, లీకేజీలు ఉంటే అరికట్టి, మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు సంతకం చేసిన సర్టిఫికెట్ లు సమర్పించాలని, వారు వాటిని జిల్లా అధికారులకు పంపాలన్నారు. ప్రైవేట్ ఆర్ ఓ ప్లాంట్లలో కూడా నీటి పరీక్షలు జరపాలన్నారు. చేతులు శుభ్రం చేసుకోవడం, పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వంట సిద్ధం చేసే ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలనిలి ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలు గుర్తిస్తే, వెంటనే ఆ విషయం ఆయా పంచాయతీ కార్యదర్శులు లేదా ఎంపీడీవో లేదా మున్సిపల్ అధికారులకు తెలియజేసి మరమ్మత్తులు చేయించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది ఏఎన్ఎం అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రత పై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ సల్ఫేట్ టాబ్లెట్లు ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు నిర్వహించే డయేరియా నియంత్రణ ప్రచార కార్యక్రమాన్ని ఐదేళ్ల లోపు చిన్నారులు ఎవరు డయేరియాతో చనిపోకూడదనే లక్ష్యంతో కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, ఆరోగ్య సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, డిపిఓ నాగేశ్వర నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు బాలసుబ్రమణ్యం పి. వెంకటేశ్వరరావు, కే వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటునకు చర్యలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లాలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని సమావేశపు మందిరములో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లాలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో క్రీడాకారులు, ప్రజల సౌకర్యార్థం కేలో ఇండియా ప్రాజెక్ట్ ద్వారా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శాప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్ వెంకటరమణ, డిఎస్ డిఓ కే.ఝాన్సీ లక్ష్మి, డీఈవో తాహిర సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మన్నే ఝాన్సీ రాణి అన్నారు.శనివారం అలినకీపాలెం లో అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడీ లో చేర్పించాలని వారికి పిపి-1 పిపి-2 విద్య తో పాటు పౌష్టికాహారం అందచేస్తున్నామని అలాగే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడు చిట్టిబాబు మృతి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు నీలిపూడి గ్రామానికి చెందిన పుప్పాల చిట్టిబాబు ఆకస్మికంగా మృతి చెందారు. చిట్టిబాబు మృతదేహానికి నివాళులర్పించిన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిట్టిబాబు కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చిట్టిబాబు మృతి తెలుగుదేశం పార్టీకి తీరంలోని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ఎన్నికల్లో విజయంతో పార్టీ విజయ సంబరాల్లో ఉన్న సమయంలో చిట్టిబాబు మృతి దురదృష్టకరమని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం నుండి పెద్ద ఎత్తున చిట్టిబాబు మృతదేహానికి నివాళులు అర్పించారు. టిడిపి పార్టీ మండల కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, మాజీ పిఎసిఏ అధ్యక్షులు పాశం సుబ్రమణ్యం, జనసేన పార్టీ మండల కన్వీనర్ పాసిం నాగమల్లేశ్వరరావు తదితర నాయకులు చిట్టిబాబు మృతదేహానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

రవాణా రంగానికి సహకారం

మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: నగరంలోని ఎంజీ రోడ్డు మురళీఫార్చ్యూన్ హోటల్‌లో ది కృష్ణా డిస్ట్రిక్ ఆటో ఫైనాన్షియర్స్ అసోసియేషన్ స్వర్ణోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఉమేష్ జీ రేవంకర్, శ్రీరామ్ ఫైనాన్స్ ఎండి చక్రవర్తి ఎఫ్ ఐహెచ్ పిఏ ఛైర్మన్ పూర్ణచంద్రరావు అసోసియేషన్ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులు అసోయేసన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి ఆటో ఫైనాన్స్, రవాణ రంగం ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కొల్లు రవీంద్ర మాట్లాడుతూ 1974లో 6 సభ్యులతో ప్రారంభమైన కృష్ణా డిస్ట్రిక్ ఆటో ప్రైవేటు ఫైనాన్షియర్స్ అసోసియేషన్ నేడు 170 మందితో విజయవంతం ముందుకు సాగటం ఆనందంగా ఉందన్నారు. విజయవాడ నగరంలో ఆటో మొబైల్ రంగం అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం ప్రైవేటు, ప్రభుత్వ ఫైనాన్స్ రంగాలు కొల్లు రవీంద్ర తెలిపారు. మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు తీసుకువచ్చిన సంస్కరణలతో దేశంలో ఫైనాన్స్ రంగం అభివృద్ధి చెందినట్లు గుర్తు చేశారు.. బందరు పోర్టు నిర్మాణం త్వరలో పూర్తి అవుతోందని తద్వారా రవాణ అభివృద్ధి చెందుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఫైనాన్స్ రంగానికి పూర్తి సహకారాన్ని అందిస్తామని భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కస్టమర్లకి ఎక్కువ సర్వీసు చేసినప్పుడే నిజమైన అభివృద్ధి చెందుతోందని గద్దె రామ్మోహన్ అన్నారు. దేశంలో ఫైనాన్స్ రంగం పాత్ర ఎంతో ఉందని ఉన్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ ఫైనాన్షియర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ 50 ఏళ్ల స్వర్ణోత్సవాలు సందర్భంగా డ్రైవర్లకి ఉచిత మెగా వైద్య శిబిరం రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. 50 సంవత్సరాల్లో పర్మిట్లు, ఫిటినెస్ ఫెనాల్టిలు ఫ్రెస్ ఆర్‌సీటీఆర్ ఎన్నో విజయాలను అసోసియేషన్ సాధించందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోయేషన్ కార్యదర్శి నాగార్జున, ఛైర్మన్ జీజేసి కమీటి వీజీకే ప్రసాద్ అసోసియేషన్ సభ్యులు ఏపి, కృష్ణాజల్లా లారీ యాజమానులు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు..

'ఆడుదాం-ఆంధ్రా'పై విచారణ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర పేరు రాష్ట్రవ్యప్తంగా నిర్వహించిన ఈవెంట్‌లో దాదాపు 100 కోట్లుకు పైగా అవినీతి అక్రమాలు జరిగాయని దీనిపై తాము సిపిఐడికి ఇర్యాదు చేస్తే ఆ శాఖ మాజీ మంత్రి ఆర్‌కె.రోజా వెటకారంగా మాట్లాడటం జరిగిందని చంద్రబాబు భ్రుత్వం తక్షణం విచారణ చేయిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని అలా చేయకపోతే తామే తమ దగ్గర ఉన్న ఆధారలతో కోర్టుకు వెళ్ళతామని కబడ్డీ క్రీడాకారుడు,ఏ.పీ. అట్యా -పాట్యా అసోసియేషన్ సి.ఈ.ఓ.రంభ ప్రసాద్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పేరుతో నాసి రకం పరికరాలు కొనుగోలు చేసి కుంభకోణానికి పాల్పడ్డారన్నారు. గతంలో చంద్రబాబు హయం లో నాణ్యత కలిగిన క్రీడా సామగ్రి కొనుగోలు చేశారని దాంతో ఎంతోమంది క్రీడల్లో రాణించి తమ నైపుణ్యం చాటుకోవటంఓత ఆటు పతకాలు సాధించి భ్రుత్వ ఉద్యోగాలు పొంది ఉన్నారన్నారు. అందుకు బిన్నంగా వైసిపి ప్రభుత్వం ప్రచారం పిచ్చితో ప్రతి వస్తువుపై జగన్ బోమ్మలు వేసి రాష్ట్రం పరువు తీసారన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రికెట్ బ్యాట్‌పై ఎంతో గుర్తింపు ఉన్నవారి పేరుతో వేశారని అయితే ఒక్క బాల్ కోట్టగానే సగానికి విరిగిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. అలాగే వైకాపా హయాంలో ఇంజనీరింగ్, మెడికల్ సీట్ల స్పోర్ట్స్ కోటా లో జరిగిన అవకతవకలపై కుడా పూర్తి స్థాయిలో విచారణ జరగాలన్నారు. అసలు స్పాన్సర్ లు ద్వారా వచ్చిన నిధులెన్ని,స్పోర్ట్స్ అథారిటీ ద్వారా ఎంత అనేది కుడా బయట పెట్టాలని డిమాండ్ చేశారు.స్పోర్ట్స్ అథారిటీ ద్వారా మీరిచ్చిన వివరాలపై సిఐడి విచారణకు సిద్దమా అని ప్రశ్నించారు.సిఐడి విచారణ నుంచి మీరు తప్పించుకోలేరు అన్నారు.ఈ సమావేశంలో కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి కె.వి.నాంచారయ్య,మోడ్రన్ కోకో స్టేట్ ప్రెసిడెంట్ రుత్తల అప్పలస్వామి, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్, ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తెలుగు చలనచిత్ర సీమను తన నటనతో, గానంతో సుసంపన్నం చేసిన చారిత్రక పురుషులు నటరత్న నందమూరి తారక రామారావు, ఘంటసాలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ వ్యవస్థాపకులు కోట వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం గాంధీ నగరంలోని కౌతా పూర్ణానందం సత్రం రెండవ నెంబర్ గది సమీపంలో బ్యానర్ ను ఆవిష్కరించి ప్రసంగించారు. అదేవిధంగా నవ్యాంధ్ర నూతన రాజధాని అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహాన్ని ప్రభుత్వం ఆవిష్కరించాలని కోరారు. హైదరాబాదులోని ట్యాంకుబండు వలె కృష్ణానదికి ఇరుపక్కల తెలుగు జాతికి మకుటాయమానంగా నిలిచిన కవుల, పండితుల, కళాకారుల, నటీనటుల, నేతల ప్రముఖ ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. భారత దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలోని తెలుగువారలు ఎన్టీఆర్, ఘంటసాలల నట వైదుష్యం, గాత్ర మాధుర్యం ఆస్వాదించి తరించే వారిని తెలుసునని వారిలో కొందరు తమ కమిటీలు సభ్యులుగా ఉన్నారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో వారిని అభిమానించే సభ్యులతో కమిటీ ఆవిర్భావం జరిగిందని అన్నారు. ఈనెల 28, 29లలో కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగే కార్యక్రమాలలో భారతరత్న, ట్యాంకుబండ్ వలె విగ్రహాల ప్రతిష్టాపన, నూతన రాజధానిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహం ఆవిష్కరణకు సంబంధించిన విషయాలపై కమిటీ మరింత చురుకుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతుందని ఉన్నారు. బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగు కళావాహిని వ్యవస్థాపకుడు చింతకాయల చిట్టిబాబు, గాయకులు దేవిడ్ రాజు, దండు చంద్రశేఖర్, మద్దెల శ్యాంప్రసాద్, వీరాంజనేయ నాయక్, చలపతిరావు, లింగయ్య లు పాల్గొన్నారు.

ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్‌లో అశ్రద్ధ వద్దు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు ప్రయాణీకుల సురక్షితమైన, సమయానుకూలమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించటానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పిసిఓఎమ్) బి నాగ్య, అధికారులకు సూచించారు. శనివారం పర్యటనలో భాగంగా విజయవాడ స్టేషన్, క్రూ లాబీ,ఇతర కార్యాలయాలను తనిఖీ చేశారు.ప్రధానంగా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వర్కింగ్ గురించి లోకో పైలట్లు-ట్రైన్ మేనేజర్‌ల సలహాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ స్టేషన్,ఇతర కార్యాలయాలను శనివారం తనిఖీ చేశారు.ప్రధానంగా రైళ్ల రాకపోకలను పరిశీలించి, సమీక్షిస్తూ రైళ్లలో సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు.స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాలు, ట్రాఫిక్ సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత తదితర అంశాలను తనిఖి చేశారు.విజయవాడ-రాయనపాడు మధ్య జరుగుతున్న ట్రిప్లింగ్ పనుల పురోగతితో సహా స్టేషన్‌లోని సౌకర్యాలు, సేవలను, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థలు, ప్రయాణీకుల సౌకర్యాలు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా ఆయన సమీక్షించారు.అనంతరం క్రూ లాబీని పరిశీలించి అక్కడ లోకో పైలట్లు,అసిస్టెంట్ లోకో పైలట్‌లతో లాబీ పని తీరుతో పాటు వారి యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ పని గురించి లోకో పైలట్‌లు- రైలు మేనేజర్‌లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. క్రూ లాబీలో నిర్వహించిన భద్రతా సెమినార్‌లో సిబ్బందితో పరస్పరం సంబాషించారు.ఈయన వెంట సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ నరేంద్ర వర్మ, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (జనరల్) సత్య స్వరూప్, సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్,ఎడిఈఈ(ఆపరేషన్స్) రవితేజ, ఎఓఎమ్(కోచింగ్) పి. రంజిత్ కుమార్, స్టేషన్ స్టేషన్ డైరెక్టర్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు

విశాలాంధ్ర-అవనిగడ్డ : నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు బస్‌పాస్‌లు ఏపిఎస్‌ఆర్‌టిసి అవనిగడ్డ డిపోలో ఇవ్వడం ప్రారంభించడం జరిగిందని డిపో మేనేజర్ కె హనుమంతురావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు 10 వ తరగతి వరకు, బాలురకు 12 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత బస్ పాస్‌లు విద్యార్థుల యొక్క నివేశిన స్థలం నుండి పాఠశాలకు (20 కి.మీ దూరం వరకు) ఉచిత పాస్‌లను తీసుకునేందుకు విద్యార్థులు పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు రెండు తీసుకుని డిపోలో 50 రూ॥ రుసుము చెల్లించి ఈ పాస్‌లు ఏప్రిల్ 30 ,2025 వరకు ఉపయోగపడే విధంగా తీసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఉచిత పాస్‌లను తీసుకోవాలని, అదే విధంగా హై స్కూల్, కళాశాల విద్యార్థులకు రాయితీ పాస్‌లు కూడా ఇవ్వడం ప్రారంభించడం జరిగిందని, రాయితీ పాస్‌లను 3వ వంతు చార్జీ మాత్రమే చెల్లించి పాస్‌లను పొందాలన్నారు. ఈ రాయితీ పాస్‌లు విద్యార్థులకు నివేశిన స్థలం నుండి 50 కి. మీ దూరం వరకు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు బస్ పాస్‌లతో ఆర్.టి.సి బస్సు సర్వీసులను వినియోగించుకోవాలని హనుమంతురావు కోరారు.

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో విద్యుత్ మర్మమత్తుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలలో అంతరాయం జరుగుతుందని విద్యుత్ ఇంజనీర్ టి.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం స్థానిక ఆటోనగర్, ఆర్‌టిసి కాలనీ, బ్యాంక్‌కాలనీచ చౌదరిపేట, లక్ష్మీనగర్‌కాలనీలలో విద్యుత్ మర్మమత్తులు నిర్వహిస్తునట్లు, ఈ ప్రాంతాలలో ఉదయం 8గం॥ల నుండి మధ్యహణం 12గం॥ల వరకు విద్యుత్ సరఫర అంతారాయం కల్గుతుందన్నారు.

నేడు రోశయ్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని విగ్రహ కమిటీ కన్వీనర్ ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ విగ్రహావిష్కరణ చేస్తారని, విశిష్ఠ అతిధులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, ఆత్మీయ అతిధులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య కమిటీ అధ్యక్షులు పారేపల్లి రాకేష్‌లు పాల్గోంటారన్నారు. పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోశయ్య విగ్రహావిష్కరణకు ఆర్యవైశ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తప్పక విచ్చేసి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా పట్టాభిషేకం

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్వామి వారి పట్టాభిషేకోత్సవం వైభవంగా నిర్వహించారు. అవనిగడ్డ 3 వ వార్డులోని కోదండ రామాలయం 10 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆలయ కమిటీ ఆద్వర్యంలో కోదండ రామ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి పట్టాభిషేకోత్సవం నిర్వహించారు. ఆలయ పండితులు గ్రామంలోని భక్తులు కోదండ రాముణ్ని దర్శించుకుని అత్యంత వైభవోపేతంగా పట్టాభిషేకోత్సవం నిర్వహించి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు భారీగా తరలిరావడంతో భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ స్వయంగా పర్యవేక్షించారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిన నేపథ్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక లెనిన్ సెంటర్‌లో శనివారం ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై దేశ వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి రాబోయే రోజుల్లో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మరలా నీట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల భవిష్యత్‌తో బీజేపీ వ్యాపారం

సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు ధర్నాకు అధ్యక్షత వహించిన సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో 706 వైద్య కళాశాలలు, 329 దంత వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ద్వారా బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తుందనే విషయం బయటపడిరదన్నారు. ప్రశ్నాపత్రాన్ని రూ.30లక్షలకు అమ్మేశారని చెప్పారు. దీంతో అర్హతలేని వారికి అందలం ఎక్కించే అవకాశం ఇచ్చారని విమర్శించారు. నీట్ పరీక్షను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. పరీక్ష ఆలస్యం అయిందని 1563 మందికి గ్రేస్ మార్కులు ఇవ్వటం జరిగిందన్నారు. నీట్ నిర్వహణలో అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర న్యాయ విచారణ జరిపి బాధ్యులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కీ లెనిన్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడే సమయంలో నీట్ పరీక్ష ఫలితాలు విడుదల చేయటం, 21 మందికి ఒకే పరీక్షా కేంద్రంలో 720 మార్కులు రావటం అనుమానాలకు తావిస్తుందన్నారు. దేశాల మధ్య యుద్ధాలు ఆపగలిగే మోదీ మన దేశంలో పరీక్ష పేపర్‌ల లీకేజీలను ఆపలేకపోతున్నారని ఎద్దేవ చేశారు. నీట్ పరీక్షను, నెట్ ఎగ్జామ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, కేవీ భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణరావు, ఏఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజు, ఐ.అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఏజెన్సీల్లో జీఓ 3 పునరుద్ధించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వానికి గిరిజనుల తరుపున అభినందనలు తెలుపుతున్నామని అలాగే మంత్రివర్గంలోకి గుమ్మడి సంధ్యారాణిని తీసుకోవటంతో పాటు ప్రాధాన్యత ఉన్న శాఖను కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు పి.వి.రమణ తెలిపాలరు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వములో మా సోదరీమణి గుమ్మడి సంధ్యారాణికి పదవి వచ్చిన సందర్భంగా అమెను సత్కరించటంతో పాటు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యంగా జీవో నెంబర్ 3 ఏజెన్సీ ఏరియాలో ఉండడం వల్ల అక్కడ ఉన్నటువంటి అమాయకులైన గిరిజనులు రెండు పూటలా తింటున్నారంటే కారణం ఆ జీవోనే దానిని గత ప్రభుత్వం తొలగించటం వలన అనేక రకాలు ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం ఈ జీవో నెం-3ను పునరుద్ధరింప చేయాలని కోరామన్నారు. ఇప్పటికీ మాకు ఆర్టికల్ 16-ఏ ప్రకారము ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ కల్పించడం జరిగినది. కానీ కొన్ని డిపార్ట్‌మెంట్‌లలో ఇప్పటికి సరిగా అమలు చేయటం లేదన్నారు. అడ్వకసి అనే పదం ఉండడం వల్ల మాకు ప్రమోషన్ లో చాలా నష్టం జరుగుతుంది దానిని తొలగించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇటువంటి అనేక సమస్యలు గిరిజనులు ఎదుర్కొంటున్నారని వాటిపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరామన్నారు. మరొకసారి మంత్రిని కలసి అన్ని విషయాలుపై చర్చిస్తామన్నారు. ఈ సమావేశంలో బి.శ్రీనివాస నాయక్, కె.బ్రహ్మయ్య, ఏకల రవి, ఆగండి వినోద్, దేవర బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

అధికారపక్షం వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అధికారపార్టీ టీడీపీ నాయకుల వేధింపులు తగవని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో శనివారం ఆపార్టీ నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి మాట్లాడుతూ, మండలంలోని పుత్రేల, తాతకుంట్ల, కొండపర్వ, మారేమండ గ్రామాల్లో తమ పార్టీ నేతలపై వేధింపులు జరిగాయన్నారు. ఇప్పటికే పలువురు నేతలపై అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. తాతకుంట్ల గ్రామ వైకాపా అధ్యక్షుడు కాలీషాను అరెస్టు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. గత ఐదేళ్ల కాలంలో తమ పార్టీ అధికారంలో ఉన్నా, టీడీపీ నేతలు, కార్యకర్తలపై వేధింపులకు పాల్పడిన దాఖలాలు లేవన్న విషయాన్ని ఆపార్టీ నేతలు గుర్తించాలని సూచించారు. మండలపరిషత్తులో నిధులు దుర్వినియోగమైనట్లు పత్రికల్లో వచ్చిన కథనాలను ఖండిస్తున్నామన్నారు. తమ పార్టీకి తెలిసి ఎటువంటి దుర్వినియోగం జరగలేదని, ఒకవేళ జరిగినా, అది అధికారులు, ప్రభుత్వం తేల్చుకోవలసిన విషయంగా పేర్కొన్నారు. ఇక్కడి నిధులు దుర్వినియోగంతో సీఎం జగన్ సభకు సంబంధం ఉందన్న విషయం అవాస్తవమన్నారు. సమావేశంలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, వైస్ ఎంపీపీలు రెడ్డి శ్రీనివాసరావు, గాజుల శ్రీనివాసరావు, నాయకులు ఓలేటి దుర్గారావు, పిల్లి రాజేష్, కోపూరి తిరుపతిరావు, అబ్బినేని కృష్ణ, రెడ్డి నటరాజు, పలు గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిరోధం, బాలల హక్కుల పరిరక్షణలో

కలెక్టర్‌కు జాతీయస్థాయి గుర్తింపు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అత్యుత్తమ పనితీరు కనబరచడంబీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ)ల సంయుక్త కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలుచేయడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణలో ప్రత్యేక దృష్టిపెట్టిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు తాజాగా కలెక్టర్ డిల్లీరావుకు కమిషన్ నుంచి సమాచారం అందింది. దీంతో ఈ నెల 30న తేదీన న్యూఢిల్లీలోని రాజ్‌పథ్ ఏరియా, మౌలానా ఆజాద్ రోడ్డులో గల విజ్ఞాన్ భవన్ నందు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రశంసా పత్రం, అవార్డును అందుకోనున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు సమష్టి భాగస్వామ్యంతో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో చేసిన కృషి ఫలితంగా జాతీయస్థాయి గుర్తింపు లభించింది. లైంగిక వేధింపులపై అవగాహన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు అరికడుతూ బాలల హక్కుల పరిరక్షణలో వినూత్న కార్యక్రమాలు అమలుచేయ డం, జిల్లాలో ప్రతి నెలా క్రమంతప్పకుండా నోడల్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ జాయింట్ యాక్షన్ ప్లాన్ పటిష్ట అమలుకు సమీక్షలు నిర్వహించడం, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, చైల్డ్ లైన్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ తదితరాల ఉమ్మడి కృషితో మాదక ద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేకంగా దృష్టిసారించారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే సమస్యలపై ప్రత్యేకంగా లఘు చిత్రాలను రూపొందించడం, వీధి నాటికలు, ర్యాలీలు, వైద్య శిబిరాలతో పాటు విస్తృత స్థాయిలో గోడ పత్రికలు, కరపత్రికలను రూపొందించి పాఠశాలలు, కళాశాలలతో పాటు సమాజంలోని వివిధ వర్గాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పోలీస్, టాస్క్‌ఫోర్స్, చైల్డ్‌లైన్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నవజీవన్ బాలభవన్, సంయుక్త ఫౌండేషన్‌లను ఏకతాటిపైకి తీసుకొచ్చి జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిరోధంపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, అమలులో, బాలల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో సఫలీకృతమైన కలెక్టర్ ఎస్.డిల్లీరావును ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ నెల 30న ఢిల్లీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందుకోవాల్సిందిగా ఆహ్వానిస్తూ బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) తాజాగా సమాచారం అందించింది.

అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలి

విశాలాంధ్ర-నందిగామ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈవో పి ఆర్ డి పద్మజ్యోతి మండల గ్రామ కార్యదర్శితో సమావేశ నిర్వహించారు, గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం, తాగునీరు కలుషితం కాకుండా వాటర్ ట్యాంకర్ చేయాలని, వాటర్ పైప్లైన్లు లీకేజీ లేకుండా, సమస్యల అంశాలపై కార్యదర్శులకు సూచనలు చేశారు. అంటువ్యాధుల ప్రబలకుండా పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆయుర్వేద ఆసుపత్రికి విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అనిగండ్లపాడులోని ఆయుర్వేద ఆసుపత్రికి శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు రూ.20 వేలు విరాళంగా ఇచ్చారు. అత్తులూరి సత్యనారాయణ ఆయన కుమారుడు అత్తులూరి అచ్యుతరావు రూ.10 వేలు, దైద దేవ కరుణమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త దైద దేవనందం రూ.10 వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్లు అత్తులూరి అచ్యుత్‌రావు, నెల్లూరు గోపాలరావు, టిడిపి నాయకులు పొందూరు శ్రీరాములు, దైద ఆనందరావు, మరియు కేతం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండలం ఐతవరం వద్ద జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు, సేకరించిన సమాచారం మేరకు నందిగామ పట్టణం అనాసాగరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ మెల్లంపూడి నరసింహారావు (51) స్వగ్రామం నుండి సైకిల్ పై కంచెల వద్ద పొలానికి వెళ్తుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది, ఈ ఘటనలో నరసింహారావు పడటంతో తలకు గాయమై మృతి చెందాడు, మృతుడు నరసింహారావుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాసా కాంటెస్ట్‌లో విజయభేరి

విశాలాంధ్ర-అవనిగడ్డ : చైతన్య స్కూల్ విద్యార్థుల నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో రూపొందించిన ద్రోణ ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు మొదటి వరుసలో నిలిచారు. ఈ ప్రాజెక్టును 10 మంది విద్యార్థులు తయారు చేయగా విద్యార్థులందరిని స్కూల్ ప్రిన్సిపాల్ ఆదాల రమేష్ బాబు శనివారం స్కూల్ ఆవరణలో మెడల్స్, సర్టిఫికేట్స్, షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయం వెనుక ఉన్న ప్రోత్సాహం కృషి ఎంతో గర్వించదగినదని అన్నారు. అందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

మండల సమాఖ్య అధ్యక్షురాలిగా కర్లకోటేశ్వరి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలిగా కర్ల కోటేశ్వరి ఎనుకున్నారు. శనివారం పాలకవర్గం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, వెలుగు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌లో నూతన విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రిజిస్ట్రేషన్ శాఖలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానాలను రద్దు చేయాలని విస్సన్నపేటలో స్టాంపువెండర్లు డిమాండ్ చేశారు. శాఖ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న పద్ధతులకు భిన్నంగా ఇ.స్టాంపులు, కార్డ్ సిస్టమ్ పేరుతో గత ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టిందన్నారు. ఈ కారణంగా రిజిస్ట్రేషన్ల విధానంలో సంక్షోభం తలెత్తి, ప్రభుత్వాదాయం దెబ్బతినటంతోపాటు, ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారని పేర్కొన్నారు. నూతన విధానాలను రద్దు చేసి, పాత విధానం కొనసాగించాలని కోరుతూ, పాత స్టాంపు పేపర్లతో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పలువురు స్టాంపు వెండర్లు పాల్గొన్నారు.

అవగాహనతో డయేరియాకు అడ్డుకట్ట

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవచ్చని.. ఈ విషయంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖల మార్గదర్శకాలకు అనుగుణంగా జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపట్టే మూడు దశల స్టాప్ డయేరియా క్యాంపయిన్ అమలు సన్నద్ధతపై దిశానిర్దేశం చేసేందుకు కలెక్టర్ డిల్లీరావు శనివారం వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, పంచాయతీరాజ్, మునిసిపల్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమ అమలుకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహణ, అయిదేళ్ల లోపు చిన్నారుల వివరాల సేకరణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్ల పంపిణీ తదితర అంశాలపై సూచనలు చేశారు. ప్రస్తుతం ఒకట్రెండు చోట్ల డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని.. ముఖ్యంగా చిన్నారులను చేతులను సరైన విధంగా కడుక్కోవడంపై జాగృతం చేయాలన్నారు. ప్రజలకు అందించే తాగునీరు కలుషితం కాకుండా అప్రమత్తతతో పకడ్బందీ కార్యాచరణను అమలుచేయాలన్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయడం, ఎప్పటికప్పుడు తాగు నీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టిపెట్టి పారిశుధ్య కార్యక్రమాలు సరైన విధంగా జరిగేలా చూడాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ఎక్కడా నీరు నిలిచే పరిస్థితి లేకుండా చూడటంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థలు సరైన విధంగా ఉండేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలను కూడా ముమ్మరం చేయాలని.. ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలన్నారు. నాణ్యమైన సమీక్షా సమావేశాలు జరగాలని సూచించాలరు. కలుషిత ఆహారం ముప్పుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే వారికి సరైన వైద్యం అందేలా చూడాలని.. ఇందుకు క్షేత్రస్థాయి వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో డీఐవో డా. అమృత, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఎస్ఈవో యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గుళికలు తిని లారీ క్లీనర్ ఆత్మహత్య

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల గ్రామం చెరువు కట్ట రోడ్డులో లారీ క్లీనర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. కంచికచర్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు ఒంటి పులి మల్లేశ్వరరావు (26) లారీ క్లీనర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల కాలంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడం, కుటుంబ ఖర్చులు నిమిత్తం అప్పులు చేయడం, అప్పులు తీర్చలేని పరిస్థితి రావడంతో శుక్రవారం గుళికలు తిని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మల్లేశ్వరరావు శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ మేరకు కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడు నాగరాజు కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు నన్నపనేని. లక్ష్మీనారాయణ ఐదు వేల రూపాయలు అందజేశారు.

ప్రకటన

నా క్లయింటున్నూ, ఎన్.టి.ఆర్.జిల్లా, రాయనపాడు, గ్రామ కాపురస్తులు **తుమ్మల భిక్షాలు గారి కుమారుడు తుమ్మల సంజీవరావు గారి నుండి** సంజాయిషీ పొంది యావన్మందికి ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

నా క్లయింటు, ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని రిజిస్టర్డు విక్రయ దస్తావేజు **నెం.780/1992 ద్వారా ది.11.05.1992**న ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు పొందియున్నారు. నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి చెంది **సర్వే నెం. 274**గా గల ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన **1361/1966 గా** గల ఒరిజనల్ లింకు విక్రయ దస్తావేజు నా క్లయింటు ఇల్లు మారుచుండగా సదరు లింకు దస్తావేజు పోయినది. పైన తెల్పిన లింకు విక్రయ దస్తావేజును ఎక్కడ పడిపోయినదో నా క్లయింటుకు తెలియరాలేదు. వెంటనే నా క్లయింటు మరలా అదే మార్గంలో వెదికి చూడగా పోయిన లింకు విక్రయ దస్తావేజు నా క్లయింటుకు దొరకలేదు. ఈ రోజు వరకు పైన తెల్పిన లింకు ఒరిజనల్ విక్రయ దస్తావేజు ఆచూకి నా క్లయింటుకు తెలియరాలేదు.

కావున పైన తెల్పిన **నెం. 1361/1966** గల లింకు ఒరిజనల్ విక్రయ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల ఈ దిగువ అడ్రసుకు స్వయముగా గాని, రిజిస్టర్డు పోస్టుద్వారా గాని అందజేయగలరు. అయితే సదరు ఒరిజనల్ లింకు విక్రయ దస్తావేజు దొరికినవారు దానిని తిరిగి ఇవ్వకుండా, దానిని ఉపయోగించి ఏ విధమైన వ్యవహారములు చేసిననూ అవి నా క్లయింటును బైండ్ చేయజాలవు. అంతేకాక సదరు వ్యక్తులపై నా క్లయింటు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు పూర్తిగా బాధ్యులగుదురని యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, రాయనపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రాయనపాడు గ్రామములో రీ సర్వే **నెం. 274 రు దాఖలా య. 1.00సెంట్లు** శేరీమెరకభూమికి **హద్దులు: తూర్పు :** డొంక పోరంబోకు, **దక్షిణం:** కాటంనేని సూర్యప్రకాశరావు గారి భూమి, **పడమర:** మురుగు కాలువ పోరంబోకు, **ఉత్తరం :** మురుగు కాలువ పోరంబోకు, యీ నాలుగు హద్దుల మధ్య **య.100సెంట్లు** లేక **హె.0.4047**రు గల శేరీ మెరకభూమి మరియు యావత్ యీజ్మెంట్ హక్కులతో సహా....

షేక్ మస్తాన్ వలి, అడ్వకేట్
షాపు నెం. 2, మస్జిద్ ఎ రజాకాంప్లెక్స్,
భవానిపురం, విజయవాడ-520012
సెల్ నెం: 9963656646

బాలికలు బాలల హక్కుల ప్రచారం

విశాలాంధ్ర-తిరువూరు: ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల,బాలికల హక్కులు బాలల రక్షణ ప్రచారంలో భాగంగా శనివారం సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ లో బాల బాలికలకు వాళ్ళ హక్కుల గురించి, వారు ఆపదలలో ఉన్నప్పుడు 1098 ఫోన్ చేసి, సహాయము పొందలనీ, ప్రిన్సిపాల్ ఉప్పలపాటి చక్రపాణి, అండ్ సంస్థ డైరెక్టర్ శౌరి వివరించారు. స్కూల్ సిబ్బంది మరియు ఐడియాస్ డైరెక్టర్ శౌరి మరియు గర్ల్స్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ బుడుపుల పండు, వరప్రసాద్ మరియు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ విద్యార్థులు గాలిబ్ భాష , ప్రభు రాజ్ కుమార్ , ప్రవీణ్ లోహిత్ నారాయణ, బాలాజీ పాల్గొన్నారు.

యోగాసనాలతో ఆకట్టుకున్న 78ఏళ్ల దేవరాజు

విశాలాంధ్ర-విజయవాడ: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్రాంత రైల్వే ఉద్యోగి అయిన 78 సంవత్సరాల వయసు గల జి.దేవరాజు యోగాసనాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. సత్యనారాయణపురం కొమ్ముువారి వీధిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్ ఇంజన్ డ్రైవర్‌గా పదవీవిరమణ చేసిన తరువాత యోగాసనాలపై మక్కువ పెంచుకుని బాండేవ్ బాబా శిష్యుల వద్ద ఉచిత శిక్షణ పొందినట్లు చెప్పారు. యోగాసనాల వేయటం వల్ల తాను చలాకీగా ఉన్నానని, ప్రతి ఒక్కరూ యోగాసనాలు ప్రాక్టీస్ చేసి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

మంత్రముగ్ధుల్ని చేసిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రిన్స్ మెలోడీస్ సమర్పణలో సినీ సంగీత వారోత్సవాలలో భాగంగా మూడవరోజు శనివారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలను మంత్ర ముగ్ధులను చేసింది. గాయకుడు, విశ్రాంత పోలీసు అధికారి కె డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గాయనీ గాయకులుగా అమలారాణి, చందన సురేష్, మల్లీశ్వరి, సింధు, భావన, మాధవి, ప్రిన్స్, రామభద్ర కుమార్, శ్రీనివాస్, డేనియల్ తదితరులు నాలోని రాగమీవే, కొంటె గాణ్ణి కట్టుకో, వీణ వేణువైన మధురిమ, ఏమో ఏమో ఇది, నెలవంక తొంగి చూసింది, నజర్ హి తామ్ నె, మౌనమేలనోయి, దిల్ హై కె మాంతా నహి వంటి ఇత్యాది పాటలను భాష పరిమళాన్ని గుబాళింపు చేస్తూ స్వర మాధుర్యాన్ని పంచారు. ముఖ్య అతిథులుగా గోళ్ళ నారాయణరావు, వీరభద్రరావు, జయప్రభు, చిట్టిబాబు, మారేపల్లి జోషి, రాధాకృష్ణమూర్తి, మాంతి రమణారావు, జ్ఞాన కిషోర్ తదితరులు పాల్గొని కళాకారులను అభినందిస్తూ ప్రసంగించారు. పార్వతి, సుజాత, దుర్గా, రంగరాజు, గోవింద్ లు సహకారం అందించారు.

హామీని అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి తాము కుడా ఎంతో కృషి చేశామని తమ పార్టీకి ఇచ్చిన హామీని చంద్రబాబు అమలు చేయాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) జాతీయ సెక్రటరీ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉంటే రాష్ట్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోడీ ఇచ్చిన ఇలుపు మేరకు ఎన్‌డిఎ కూటమిలో తాము భాగస్వామిగా ఉండి రాష్ట్రంలో పోటీ చేయటం మంచిది కాదని తమ పార్టీ జాతీయ అధ్యక్షులు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మద్దతుగా పని చేశామన్నారు.మా పార్టీ ప్రజాస్వామ్య పార్టీ అని, ప్రధానమంత్రి ఆదేశా ప్రకారం 2024 ఎన్నికలలో చంద్రబాబు పరిపాలన బాగుంటుందని ఆయనకు మద్దతు ఇచ్చామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అందరూ కలిసి ఓట్లు వేసి గెలిపించామన్నారు. చంద్రబాబు అనాడు తమ పార్టీకి ఒక ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని దానినిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డికి అవకాశం కల్పించాలన్నారు. జగన్ ప్రభుత్వం 14 లక్షల కోట్లు అప్పు రాష్ట్రాన్ని అప్పులలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేరన్నారు. చంద్రబాబు సంక్షేమాన్ని అమలుపరుస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, రాజధాని అమరావతి,పోలవరం లను పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఏపీ ప్రభుత్వము కూటమితో మేమందరం కలిసే పని చేస్తామన్నారు. ఎన్నికలలో కూడా కూటమి అభ్యర్థులను గెలిపించుటమే లక్ష్యంగా కృషి చేశామన్నారు. ఈ సమావేశంలో బెజవాడ సాంబయ్య,ఆర్ .ఎస్.యు.ప్రకాష్,ఫణీంద్ర కుమార్ జవ్వాజి,యర్నేని కిరణ్,వక్కదారు శ్రీనివాస్,వి.ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.476/2023

Between:
State Bank of India, SARW, RACPC-1, A.O: Balaji Nagar, Siripuram Jn., Visakhapatnam, Rep. by its Manager (Recovery) Sri Sakalabaktula Ajith Kumar ...Complainant

And
Smt. Behera Rama Devi ...Accused

NOTICE

To, **Accused:**
Smt. Behera Rama Devi,
W/o. Suresh Chandra Patnaik, D.No.40-26-41/1, GF-101, Sai Balaram Residency, Sriram Nagar, Near Jyothi Mahal Theatre, Vijayawada, Krishna District.

Please take notice that the complainant filed the above petition i.e. C.C. 476/2023 under Section 138 of the Negotiable Instruments Act and the above matter stands posed to **09-07-2024** for your notice. So you are hereby informed to appear before the Hon'ble VII Special Magistrate Court at Visakhapatnam on **09-07-2024** at **10:30 A.M.**, failing which you will be set exparte and the matter will be decided as per the records.

(By Order of the Hon'ble Court)
BEVARA (K) DEEPTHI SREE
Advocate
48-5-52, Srinagar, Visakhapatnam-16

లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవం తెస్తాం

- విదేశాల్లో లేపాక్షి షోరూంల ఏర్పాటు చేయాలనే ఆలోచన
-వంద కోట్ల విక్రయాల టర్నోవర్ తో హస్తకళాకారులకు ఉపాధి
- రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిర్లక్ష్యానికి గురైన లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో దేశవిదేశాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి వంద కోట్ల రూపాయల విక్రయ టర్నోవర్ తో హస్తకళాకారులకు జీవనోపాధి కల్పించి ఆధునాతన కళాకృతులను వినియోగదారులకు అందించేల చర్యలు తీసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. లేపాక్షి హస్తకళాకృతులను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీ నగర్‌లోని లేపాక్షి ఎంపోరియంను సందర్శించి కళాకృతులను పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గతంలో లేపాక్షి హస్తకళలు ఎంతో ప్రాముఖ్యత గుర్తింపును సంతరించుకున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లేపాక్షి షోరూంలతో పాటు ఇతర రాష్ట్రాలలో 3 షోరూంలు ఏర్పాటు చేసి హస్తకళాకృతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కళాకారులకు జీవనోపాధి కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హస్తకళలకు మార్కెట్ సౌకర్యం కళాకారులకు జీవనోపాధి కల్పించడంలో చూపిన నిర్లక్ష్యం కారణంగా లేపాక్షి షోరూంలో కొంతమేర విక్రయాలు మందగించడం తమ దృష్టికి వచ్చిందన్నారు. సామాన్యుల నుండి అగ్ర స్థాయి వినియోగదారులకు లేపాక్షి ఎంపోరియంలో అవసరమైన కళాకృతులు అందుబాటులో ఉంటాయన్నారు. లేపాక్షి షోరూంలకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రస్తుతమున్న లేపాక్షి షోరూంలను ఆధునీకరిచడంతో పాటు విదేశాలలో తెలుగువారు అత్యధికంగా నివాసముండే ప్రాంతాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి కళాకారులను అందుబాటులోకి తీసుకువచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వంద కోట్ల రూపాయల టర్నోవర్ లక్ష్యంగా ప్రణాళికను రూపొందించి రూపొందించి మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవంపోస్తున్నారన్నారు. అటువంటి వారికి ఉపాధి కల్పించి ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం

అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా హస్తకళాకృతులను రూపొందించేలా హస్తకళాకారులకు నైపుణ్య శిక్షణ అందించే దిశలో అడుగులు ముందుకు వేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో హస్తకళాకారులు ఇప్పటికి హస్తకళలపైఉన్న మక్కువతో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునే సైతం కళాకృతులను సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు జీవనప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. లేపాక్షి షోరూం సందర్శనలో మంత్రి వెంట రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ ఎం. బాలసుబ్రమణ్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. విశ్వ, లేపాక్షి ఓఎస్డీ ఐవీ లక్ష్మీనాథ్, మేనేజర్ ఎం. సురేష్, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, సిబ్బంది ఉన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): కే కే సంస్థ అధినేత కిరణ్ కొండేటి 2024 ఎన్నికల్లో నిష్పక్షపాతంగా ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడం అభినందనీయమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. శనివారం గాంధీనగర్లోని హోటల్ ఐలాపురంలో దీక్ష మీడియా ఆధ్వర్యంలో ఇంటరాక్షన్ విత్ కేకే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, జనసేన నేత బాధిత శంకర్ విచ్చేసి కేకే సంస్థ అధినేత కిరణ్ కొండేటిను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా ఎగ్జిట్‌పోల్స్‌ను ప్రకటించారని రాష్ట్రమంతా తిరిగి ప్రజల నాడిని తెలుసుకోవడంలో ఆయన సఫలమయ్యారని పేర్కొన్నారు. అనంతరం కిరణ్ కొండేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏ పార్టీ అయినా మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటూ 2019 ఎన్నికల్లో అయినా, ప్రస్తుతం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అయినా స్పష్టమైన మెజారిటీ ఇచ్చారని కేకే కిరణ్ అన్నారు. గెలుపోటములు సంబంధం లేకుండా ఎందుకు ఓటమిపాలయ్యారో తప్పులు సరిదిద్దుకుంటూ రాజకీయ పార్టీలు ముందుకు సాగాలన్నారు. ప్రజలు గతంలో 150 యొక్క సీట్లు ఇచ్చిన ప్రస్తుతం 164 సీట్లు ఇచ్చినా అభ్యర్థులను ఒళ్ళు దగ్గర పెట్టుకొని పని చేయాలని చెప్పేలా మెజారిటీ ఇచ్చారన్నారు. గెలిచిన అభ్యర్థులు కూడా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి కావలసిన మౌలిక వసతులు కల్పిస్తారని ఆశిస్తున్నాం అన్నారు. గతంలో కానీ ప్రస్తుతం కానీ మేము ఏ రాజకీయ పార్టీతో కలిసి పనిచేయడం జరగదు అన్నారు. ఆయా పార్టీల మేరకు వారికి కావలసిన పని మాత్రం చేసి పెడతామన్నారు. కేకే సర్వే సంస్థ ఒక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా విస్తరింప చేయాలని కృషి చేస్తున్నామన్నారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయడం అసాధ్యం, ఎన్నికలు మొదలయ్యే ముందే ఈవీఎంల పనితీరును ప్రతి బూతుల ఏజెంట్లకు చూపించే ఎన్నికల ప్రక్రియను మొదలుపెడతారన్నారు. ఓటమిని అంగీకరించలేక ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగింది అని చెప్పడం సరికాదన్నారు. ఓటమిని అంగీకరించి తప్పులను సరి చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. తదనంతరం దీక్ష మీడియా అధినేత జొన్న రాజేష్ దీక్ష మాట్లాడుతు దీక్ష మీడియా ద్వారా కేకే సర్వే లను ఎప్పటికప్పుడు ప్రజలు చేరువ చేస్తున్నాం. పిలవగానే తన కోరికను మన్నించి మా కార్యక్రమానికి విచ్చేసిన కొండేటి కిరణ్ కు ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వచ్చారు. త్వరలో మాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేందుకు అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొనకళ్ల.నారాయణ, పలు రాజకీయ పార్టీల నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తాం

-పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ ఆలమండ ఎల్లారావు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో పీపుల్స్ మ్యాక్ క్రెడిట్ సొసైటీ 11వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఉద్దేశించి సొసైటీ చైర్మన్ ఎ.ఎల్లారావ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, వర్గాల మహిళలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఈ సొసైటీని స్థాపించటం జరిగిందన్నారు. సొసైటీ ద్వారా ఇప్పటి వరకు కోట్లాది రూపాయలను పొదుపు సంఘాలకు రుణాలుగా అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో లక్ష మంది మహిళలకు రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. తమ సొసైటీలోని సభ్యులు ఖాతాలను సులువుగా ఫోన్ ద్వారా చేసుకునే విధంగా పీపుల్స్ కనెక్ట్ అనే యాప్ ను రూపొందించి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సొసైటీ కోశాధికారి ఎ.జోత్స్నా మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా ప్రత్యేకంగా మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాపులర్ గ్రూప్ మేనేజింగ్ పార్ట్ నర్ చుక్కపల్లి అరుణ్ కుమార్. జీవి సాంబశివరావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

జూన్ 26 నుండి ఈషా ఫౌండేషన్ వారి ఇన్నర్ ఇంజనీరింగ్ యోగా తరగతులు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 26 వ తేదీ నుండి జులై 2 వ తేదీ వరకు తెలుగు బోధనలో ఇన్నర్ ఇంజనీరింగ్ కార్యక్రమం విజయవాడ ఎమ్.జి.రోడ్, పివిఆర్ మాల్ ఎదురుగా, తనిష్క్ జ్యూయలరీ బిల్డింగ్ 2వ అంతస్తులోగల ఈషా యోగా సెంటర్ నందు నిర్వహించబడుతుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలిపారు. దీనిలో సులభమైన యోగ మరియు శాంభవి మహాముద్ర క్రియ అనే శక్తివంతమైన 21 నిమిషాల యోగ సాధన యొక్క ప్రసరణ ఉంటుందన్నారు. జూన్ 26వ తేదీన ఉ? 6,00గం?ల నుండి 7.00 గం?ల వరకు, సా? 6.00గం॥ల నుండి 7.00 గం॥ల ఉచిత పరిచయ కార్యక్రమము వుంటుందన్నారు. అనంతరం ఉ? 7.30 నుండి 9.00 గం?ల వరకు తిరిగి సా? 7.30 నుండి 9.00 గం॥ల వరకు తరగతులు వుంటాయన్నారు. జూన్ 27వ తేదీ నుండి రెండు బ్యాచ్లలో అనగా ఉ? 6.00 నుండి 9.00 గం?ల వరకు మరియు సా? 6.00 నుండి 9.00 గం॥ల వరకు తరగతులు నిర్వహించబడతాయన్నారు . జూన్ 30వ తేదీ ఆదివారం ఉ? 7.00 నుండి సా? 5.00 గం॥ల వరకు రోజంతా సెషన్ నిర్వహించబడుతుందన్నారు. వివరాలకు http://isha.co/ievjd ను సందర్శించవచ్చు లేదా 9951070781, 9550092345 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర-తిరువూరు : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వాకర్స్ క్లబ్, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సమాజం తిరువూరు వారి సౌజన్యంతో శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మంటపం నందు యోగా పై ప్రాక్టీస్ తో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు శ్రీమతి జ్యోతి, మరియు %వీటీ%.సురేంద్రనాథ్ ఔత్సాహికులచేత యోగా ఆసనాలు, ప్రాణాయామం చేయించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ శ్రీ తాళ్లూరి రామకోటేశ్వరరావు, వాసవి క్లబ్ ప్రతినిధులు నాళ్ళా కృష్ణారావు, దోసపాటి రవి,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ గుడిమెట్ల మురళి,తిరువూరు %టా×% శ్రీ సత్యనారాయణ, సిటికేబుల్ అధినేత శ్రీ కిలారు శివరామకృష్ణ,లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం,శ్రీ పసుమర్తి వెంకటేశ్వరరావు,ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ దారా రాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లెట్ అస్ మూవ్ నినాదంతో ఒలింపిక్ క్రీడలు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : లెట్ అస్ మూవ్ నినాదంతో ఈ ఏడాది జులై26 నుంచి పారిస్ లో ఒలింపిక్ క్రీడలు ప్రారంభమవుతున్నాయని ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి పద్మజబాల తెలిపారు. ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒలింపిక్ డే రన్‌ను ఈ నెల 23వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్నట్లు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వెల్లడించారు. క్రీడాకారుల్లో నూతనోత్సాహాన్ని నింపేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీరాజ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నట్లు వివరించారు. ఉదయం 7 గంటలకు ఐజీఎంసీ స్టేడియం వద్ద ప్రారంభమయ్యే ఈ రన్‌లో 450 మంది క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొంటారని వివరించారు. ఐజీఎంసీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు రన్ సాగుతుందన్నారు. రన్‌లో పాల్గొనే వారికి జెర్సీలు, స్నాక్స్ అందజేస్తామన్నారు. గత ఏడాది జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 121 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించి దేశానికి ఎనిమిది పతకాలు అందించారన్నారు. ఈ ఏడాది 120కి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని, ఆంధ్రప్రదేశ్ నుంచే ఈ ఏడాది కొత్తగా చాలా మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రానికి మూడుకు పైగా ఒలింపిక్ పతకాలు వచ్చే అవకాశం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు నాదెండ్ల బ్రహ్మాజీ, ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సులోచన, కార్యవర్గ సభ్యులు దయాకరరావు పాల్గొన్నారు.

పరిశ్రమలపై అవగాహన పెంచాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి పరిశ్రమల స్థాపన, వ్యవస్థాపకత తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ రెగ్యులేటరీ అండ్ మోనటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ అండ్ సీఈవో ఆచార్య డీ సూర్యచంద్రరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఇండియన్ స్టార్టప్స్ - సమస్యలు - సవాళ్లు - అవకాశాలు' అంశంపై రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు ఆచార్య డీ సూర్యచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్టార్టప్స్‌కు సంబంధించి ప్రపంచ వ్యాపితంగా అనూహ్యమైన అభివృద్ధి, మంచి ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. సవాళ్ళు ఉన్నప్పటికీ వాటి సంఖ్య పెరగటం ద్వారా ఆయా దేశాల ఆర్థిక ప్రగతికి అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రపంచంలో సిలికాన్‌వ్యాలీ, లండన్, బీజింగ్, ఇజ్రాయిల్‌లోని మరికొన్ని ప్రాంతాల్లో స్టార్టప్స్ చాలా విస్తృతంగా ముందుకు రావటంతో పాటుగా మంచి విజయాలను సాధించినట్లుగా పలు నివేదికలు చెబుతున్నాయన్నారు. వీటికి కారణం అక్కడ బలమైన విద్యావ్యవస్థ ఉండటంతో పాటుగా పాఠశాల స్థాయి నుంచి పరిశ్రమల స్థాపనకు సంబంధించిన మౌలికమైన విజ్ఞానాన్ని అందించటమేనన్నారు. భారతదేశంలో డిగ్రీలో మాత్రమే పరిశ్రమలకు సంబంధించిన అంశాలపై బోధన, అవగాహన ఉంటుందన్నారు. దీనిలో మార్పు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. రెండు రోజుల పాటు చక్కని అర్థవంతమైన చర్చ ద్వారా స్టార్టప్స్‌కు సంబంధించి మంచి సమాచార మార్పిడి జరిగిందన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ ఆచార్యులు డాక్టర్ డీ భానుశ్రీరెడ్డి మాట్లాడుతూ స్టార్టప్స్‌కు సంబంధించి యువతలో మరింత అవగాహన తీసుకురావాల్సిన అవసరముందన్నారు. తద్వారా వారిలో మంచి ఆలోచనలను ప్రోత్సాహించాలన్నారు. అంతేకాకుండా ఆ ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు అవసమైన పరిస్థితులను సైతం కల్పించాలన్నారు. ఆ దిశగా విద్యాసంస్థలు మరింత చొరవ చూపాలన్నారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాలకు సంబంధించిన అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన పరిచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ వ్యాపితంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు పాల్గొని తమ పత్రాలను సమర్పించారని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, సదస్సు కన్వీనర్ అరుణ్‌కుమార్, విభాగాధిపతులు హేమంత్‌కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువచేయడంలో కృషిచేయండి

- పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్‌కు కలెక్టర్ ఢిల్లీరావు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువచేయడంలో సమాచార శాఖది కీలకపాత్ర అని.. సమర్థవంతమైన సేవలు అందించి మరింత గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సమాచార శాఖలో పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వీవీ ప్రసాద్‌కు ఆ శాఖ అధికారులు ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పించారు. పదోన్నతి పొందిన వీవీ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఢిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలిచే సమాచార, పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా విధి నిర్వహణలో మంచి ప్రతిభ చూపారంటూ అభినందించారు. జిల్లాలో ముఖ్య ప్రముఖులు, ప్రముఖులు, మంత్రులు, ఉన్నతాధికారుల పర్యటనల్లో సమావేశాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందజేయడంతో పాటు మీడియా ప్రతినిధులను సమన్వయపరిచి అటు అధికారులు, మీడియా ప్రతినిధుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ఇకపై మరింత సమర్థవంతమైన సేవలందించి జిల్లాకు, సమాచార శాఖకు వన్నె తీసుకొచ్చేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌కు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు, జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి బి భాస్కర్ బాబు అభినందనలు తెలిపారు. శనివారం గాంధీ నగరంలోని ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ లేనిది విశ్వంబు లేదురా విశ్వదాభిరామ వినురవేమ అన్న సత్యం ఈ ప్రపంచానికి తెలుసు.కానీ ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో ఏ ప్రభుత్వమైనా అయినా విశ్వబ్రాహ్మణులను రాజకీయంగా ఎదగ నివ్వలేనటువంటి పరిస్థితి అన్నారు.గత జగన్ ప్రభుత్వంలో కూడా మాకు ఇచ్చినటువంటి ఏ హామీలు ఒకటి కూడా నెరవేర్చలేనటువంటి పరిస్థితి అన్నారు ఇటువంటి పరిస్థితుల్లో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆకాంక్షతో కూటమి ప్రభుత్వం వచ్చే విధంగా తమ సామాజిక వర్గం ఏకపక్షంగా కృషి చేసిందన్నారు కూటమి ఎన్నికల సందర్భంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇచ్చినటువంటి హామీలు అన్నీ కూడా నెరవేరుస్తారని ఆశిస్తున్నామన్నారు. ముఖ్యంగా చట్టసభల్లో విశ్వబ్రాహ్మణులకు అవకాశాలు ఇచ్చి ఎమ్మెల్సీగా ముఖ్యమైనటువంటి నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారుఎంతసేపు మా విశ్వబ్రాహ్మణులను ఓటర్లుగానే చూడకుండా రాజ్యాధికారంలో మాకు చోటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో... ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రంగబాబు, విశ్వకర్మ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు చిప్పాడ చందు, పట్నాల సత్యనారాయణ, పెంటా కిరణ్,దమ్మర్ సింగ్ ప్రకాష్, సుతార్ ఉదయ్, కేల్లా శివ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సాగునీరు అందిస్తాం : వెంకట్రామ్

విశాలాంధ్ర-అవనిగడ్డ : గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిరుపేదలకు అందిస్తున్న అన్నసంతర్పన కార్యక్రమం శనివారం 50 వారాలు పూర్తి చేసుకుంది. కోడూరు రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనాయకుడు మండలి వెంకట్రామ్ పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన అధినేత డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బాటలో పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం చేయడం ఆదర్శనీయం అని రామ్, వివేక్‌లను అభినందించి సత్కరించి మాట్లాడారు. నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాది కల్పనకు కృషి చేస్తామని, నూతన ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, రైతులకు సాగు నీరు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట నాథ్, చెన్నగిరి సత్యనారాయణలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం కార్మికులకు అల్పాహారం, భోజనం సమకూర్చే కార్యక్రమం ప్రారంభించి నిర్విఘ్నంగా కొనసాగించడం అభినందనీయం అన్నారు. బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ టివి గిరి మాట్లాడుతూ ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మ లంక గ్రామాల నుండి వరద బాధితులకు ఆకలి అంటూ వచ్చిన వారికి అన్నదానం లేదనకుండా చేశారన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో గత 50 వారాలుగా నిర్విఘ్నంగా నిరుపేదలకు భోజన సదుపాయ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందానికి ప్రత్యేకంగా అభినందిచారు. ముందుగా మండలి వెంకట్రామ్ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాబు, ఎస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్ర, లింగారెడ్డిపాలెం నాయకులు యర్రంశెట్టి దామోదర్‌రావు, పంచాయితీ వార్డు సభ్యులరాలు మునిపల్లి శ్రీలక్ష్మీ, బచ్చు కృష్ణకుమారి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, నిరుపేదలు పాల్గొన్నారు.